
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
20.02.2025
పేజీలు : 08
Follow :



## చందుర్తిలో భయం.. భయం

### లింగంపేటలో వింతవ్యాధితో ఒకేసారి 2500 కోళ్లు కోళ్లు మృతి బర్డ్‌ఫ్లూ అని భయపడుతున్న ప్రజలు

**చందుర్తి(జనంసాక్షి):** వింతవ్యాధి తో వేల సంఖ్యలో కోళు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.లింగం పేట గ్రామానికి చెందిన రమేష్ అనే పౌల్ట్రీ యాజమాని బుధవారం మధ్యాహ్నాం తన కోళ్ల ఫామ్ లో దాన అందిస్తామని వెళ్లగా తన ఫామ్ లో ఇరవై ఐదు వందల కోళ్లు మృతి చెంది ఉండగా యజమాని కంగు తిన్నాడు.దీంతో వాటిని ట్రాక్టర్ లో తరలించి పూడ్చి వేశారు.మరో వైపుగా బర్ద్ ఫ్లూ కావచ్చు అని పలువురు ఆ అనుమానాలు.వ్యక్తం చేస్తున్నారు.దీంతో యజమాని కి దాదాపు నాల్గు లక్షల వరకు నష్టం వాటిల్లిందని వాపోయడు.



## మహాశివరాత్రి జాతరకు రండి

కథలాపూర్ (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మరియు ఎంపీ,ఎమ్మెల్యే లాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు ఆలయ అర్చకులు, అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

### విద్యాలయాలు, అంగన్వాడిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా:

**వేములవాడ(జనంసాక్షి):**విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డార్మెట్రీ, తరగతి గదులు, మెనూ చార్ట్ పరిశీలించి, ఆహార పదార్థాలను సిద్ధం చేస్తుండగా, నాణ్యతను పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తయింది అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారు అనంతరం శాత్రాజుపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల, అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనుమతి పత్రాలతో ఇసుక తరలించాలిప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి



అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడం లేదు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ... మేము ముందు నుంచే చెప్పుతూనే ఉన్నాం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ నాపై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి, మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్.కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే అనధికార వెబ్‌సైట్‌పై భారత ఎన్నికల సంఘం కు సర్దార్ రవీందర్ సింగ్ ఫిర్యాదు చేశారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు,

మిగతా 2లో..



## నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ(జనంసాక్షి)నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు అయ్యోరు పల్లిలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఆనాడు జరుగిన అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధులు చత్రపతి అన్నారునేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తాజా మాజీ కౌన్సిలర్లు నిమ్మచెట్టి విజయ్, తుం మధు, మాజీ సర్పంచులు. వడిజె మల్లయ్య, ఉల్లెందుల అంజయ్య, అనుపురం మాజీ సర్పంచ్ ఎర్రం రాజు, నాయకులు తోటరాజు, వంగల కర్ణ,గ్రామస్తులు నర్సింగనీ,లింగయ్య, తిరుపతి, డా,,వెంకటేశం, శంకరయ్య,రాజు,నాగరాజు, వెంకటేష్,రాజు, బిమరావు,రాజు,హన్మయ,మల్లయ్య, నాగరాజు,మొండయ్య,శంకరయ్య,రాజయ్య,రాములు,అనీల్ ,తిరుపతి,రఘుపతి, దేవయ్య,శేఖర్, పర్శరాం, శంకరయ్య, తదితరులు ఉన్నారు.



## క్రీడల్లో విద్యార్థులు సత్తాచాటాలి

### రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి(జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.బుధవారం సమీకృత

మిగతా 2లో..




## దర్యాప్తులో అలసత్వం వహించవద్దు

### గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**గంభీరావుపేట (జనంసాక్షి):** బుధవారం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్లో, ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు ,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,

మిగతా 2లో..

## ఆర్డీఓ కార్యాలయం సందర్శించిన జిల్లా నాన్ అఫీషియల్ మెంబర్ సురేష్



మంథని, (జనంసాక్షి) : పెద్దపెల్లి జిల్లా ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా ఆర్టిఏ నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేష్ బుధవారం సందర్శించారు. ఆర్డీవో రంగారావు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్డిఓ సిబ్బందిని మర్యాదపూర్వక కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను తెలంగాణ ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, నాగరాజు, సందీప్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గుర్రాల చంద్రమౌళి తల్లి గుర్రాల భూదేవి మొదటి వర్ధంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ కన్వీనర్ సయ్యద్ అన్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణ మూర్తి, పిల్లి శేఖర్, సయ్యద్ ఏక్బాల్, అబ్దుల్ రఫిక్, అనవేన లక్ష్మి రాజాం, సామ్రాట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



బిజెపి రాష్ట్ర నాయకురాలు బోగా శ్రావణి.

మల్లాపూర్ ఫిబ్రవరి19 (జనంసాక్షి):కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రంలో నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎన్నికల్లో బాగున్నా మల్లాపూర్ మండల కేంద్రంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకురాలు బోగా శ్రావణి పాల్గొన్నరు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం ఉపాధ్యక్షులు పైన ప్రశాంత్ మండల అధ్యక్షులు పందిరి నాగరాజు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

**పట్టుబడితే లక్ష రూపాయలు జరిమానా**

**లేదా సంవత్సరం పాటు జైలు శిక్ష**

**– ఎక్సైజ్ సిఐ ఎన్ నరేందర్**



పెద్దపల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి) : ధర్మారం మండలం ఖిలవనపర్తి గ్రామానికి చెందిన క్యాతం నరేష్ అనే వ్యక్తి 7బి6బి 2024 రోజున నాటు సారా విక్రయిస్తూ పట్టుబడగా ధర్మారం తాసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేయగా తీరు మారకుండా మళ్లీ అక్రమంగా నాటుసార విక్రయిస్తూ 11బి 2బి2025 నాడు పట్టుపడ్డాడు. బైండోవర్ 1,లక్ష రూపాయలు అపరాధ రుసుము తో బుధవారం చెల్లించాడనీ ఎక్సైజ్ సిఐ ఎన్ నరేందర్, ఎస్ ఐ లు జి జీవన్ రెడ్డి, జి సరిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలో ఎవరైనా అక్రమంగా నాటుసార విక్రయిస్తూ పట్టుపడితే పై విధంగా లక్ష రూపాయలు జరిమానా, లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష ఇదించబడును అని తెలిపారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** వచ్చే నెలలో నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈసారి ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ ఉంటుందని చీఫ్ సూపరిండెంట్ మినహా ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ప్రశ్నపత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నేపథ్యంలో పరీక్షలు జరిగే తేదీల్లో ప్రత్యేక బస్సులను నడపాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్ష వేళల్లో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సమయానికి పరీక్ష కేంద్రానికి చేరేలా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలని పోలీసులను కోరారు. వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... మార్చి 5 నుండి 22 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ప్రథమ సంవత్సరం 17,799, ద్వితీయ సంవత్సరానికి 17,763 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మొత్తం 58 సెంటర్లు ఏర్పాటు చేశామని కరీంనగర్లో 37 సెంటర్లు ఉన్నాయని అన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ... వచ్చే నెల 21 నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు జిల్లాలు 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 12,516 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆర్టీసీ,


## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు (జడ్.పి.హెచ్.ఎస్) సుల్తాన్‌పూర్ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక



ఎలిగేడు,ఫిబ్రవరి 19(జనంసాక్షి) : ఈ నెల 15న పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలలో (జెడ్ పి హెచ్ ఎస్) సుల్తాన్పూర్ పాఠశాలలో చదువుతున్న కనుకుంట్ల అరవింద్ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఆ విద్యార్థిని ఎలిగేడ్ మండల విద్యశాఖాధికారి అనసూరి నరేంద్ర చారి, జిల్లా కబడ్డీ కార్యదర్శి గుజ్జుల కరుణాకర్ రెడ్డి,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అపురూపం

పెద్దపల్లి(జనంసాక్షి) : కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి దివ్య దర్శనం అపురూపం అని ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకుని వేదపండితులచే ఆశీర్వాదం పొందామని చెప్పారు. బ్రహ్మోత్స వాలను విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఆలయ కమిటీ చైర్మన్, టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, తాండ్ర శ్రీనివాస్, మండల ఇంచార్జి అంబాల నరేష్, మండల అధ్యక్షులు దాసరి సతీష్, పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్, ఆర్నకొండ ప్రసాద్, కనుకుంట్ల అజయ్, అంబాల రవితేజ, దూడపాక రాజేందర్ పాల్గొన్నారు.





## బండి సంజయ్, పర్యటనను విజయవంతం చేయాలి

సుల్తానాబాద్,ఫిబ్రవరి 19(జనంసాక్షి) : పట్టభద్రుల ,ఉపాధ్యాయుల ఎన్నికలలో భాగంగా కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈనెల 21న పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హా జరవుతున్న సందర్భంగా జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి అరుముళ్ల పోచం, మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, మండల ఎన్నికల కన్వీనర్లు సౌదరి మహేందర్ యాదవ్, కొమ్మ తిరుపతి, ఎల్లింకి రాజు,కొల్లూరి సంతోష్, కోట నాగేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

**యువసంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్**

సుల్తానాబాద్,ఫిబ్రవరి 19(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలోని పూసాల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య హాజరై మాట్లాడుతూ యువ సంకల్ప ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తుందని పేర్కొన్నారు. తుమ్మరాజ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులు చదువు కుంటారు అండగా ఉండాలని ప్రతి సంవత్సరం పరీక్ష ప్యాడు, స్టేషనరీ బెల్ట్స్ అందించడం జరుగు తుందని నిరుపేద విద్యార్థులను దాతల సహకా రంతో జరుగుతుందని తెలిపారు .యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు గాలపల్లి కుమార్ ,శివ,సదానందం, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## క్రీడల్లో విద్యార్థులు సత్తాచాటాలి

జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫిబ్రవరి 16న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలకు 12 జిల్లాల నుంచి 1000 మందికిపైగా విద్యార్థిని విద్యార్థులు వచ్చి పోటీలలో పాల్గొన్నారని, మన గోదావరిఖని కు చెందిన 20 మంది విద్యార్థిని విద్యార్థులు మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 10 బంగారు పతకాలు, 3 వెండి పతకాలు సాధించారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్ ఎం.రాజేశం, విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

## దర్యాప్తు అలసత్వం వహించవద్దు

డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడం లేదు


ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని వెబ్‌సైట్, వారి పేరు మొబైల్ నంబర్‌ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ వెబ్‌సైట్ ఎన్నికల సంఘం రికార్డుల నుండి అనధికారిక డేటాను ఉపయోగిస్తున్నట్లు కనిపిస్తున్నందున ఈ వెబ్‌సైట్ అనేక రకాల ఆందోళనలు, ప్రమాదాలను పెంచుతుందని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్బైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు. ప్రభుత్వం , ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్బైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు. ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది, గుర్తింపు చౌర్యం, ఎన్నికల మోసం, రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు. ఈ వెబ్‌సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు, మొబైల్ నంబర్, చిరునామా, వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుంది, తెలంగాణ నుండి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు. వ్యక్తిగత సమాచారానికి అనధికారిక యాక్సెస్ కోసం ఐటి చట్టం, 2000 కింద కేసు నమోదు చేయలని డిమాండ్ చేశారు. ఓటర్ల గోప్యతను కాపాడేందుకు, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు చిత్తశు ద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు సుంకె దేవకిషన్, మురళీ, లింగంపల్లి నాగరాజు, శరత్ చందర్ రావు, వినయ్, రాజ్ కుమార్, వేముల సందీప్, రమేష్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాల్మూరు వెంకట్

ముస్తాబాద్ (జనంసాక్షి): మండలం లోని కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ పాల్గొన్నారు.ఈ ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండలం లో గ్రాడ్యుయేట్స్ ఓటర్లు 1439 మంది ఉన్నారు. కార్యకర్తలు ప్రతి ఓటర్ ని కలిసి నరేందర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు యేళ్ల బాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండ .. సీఎం సహాయ నిధి



ముస్తాబాద్(జనంసాక్షి): మండలంలోనిమోహిని కుంట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లక్ష్మిపతి ఆధ్వర్యంలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అరుణకు రూ.16వేలు, ఎల్లవ్వకు రూ.8వేలు, లక్ష్మికి రూ.7500 చెక్కులను అందజేశారు. లక్ష్మిపతి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని, వైద్య కర్చులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.లబ్ధిదారులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్, సతీష్ గౌడ్, దేవయ్య, సుధాకర్, నర్సింలు, రాజా నర్సు, అనిత, జనార్ధన్, నవీన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**ముస్తాబాద్ (జనంసాక్షి):**



ముస్తాబాద్ మండలానికి చెం దిన ఆనరాశి శేఖర్,గంధ సత్యనారాయణలు గ్రామాలలో తిరుగుతూ పిడిఎస్ రైస్ సేక రించి అధిక ధరకు డొక్క ప్రవీ ణ్‌కు విక్రయిస్తుండగా మొర్ర యిపల్లి శివారులో ఎస్సై గణేష్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు అడవుల సంరక్షణపై అవగాహన

**తాడ్వాయి(జనంసాక్షి):**తాడ్వాయి గురుకుల్ పాఠశాల లో విద్యార్థులకు అడవి ప్రాంతాలలో వన్యప్రాణులు జలవనురులు మొక్కల సంరక్షణ మాచారెడ్డి ఫారెస్ట్ అధికారుల సమక్షంలో ప్రాక్టికల్ శిక్షణ తరగతులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడవి శాఖ అధికారులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు**



**పెద్దపల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బుధవారం (కేజీఎన్) ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,- కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాల్వశ్రీరాంపూర్ మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గురించి దిశా నిర్దేశం చేసి పట్టభద్రులంతా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య, ఎండీ మునీర్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, ఎండి సజ్జు, దొంకిన మొగిలి పనాస మల్లయ్య రావి సదానందం పనాస మల్లయ్య ఆరెల్లి రమేష్, కొత్తూరు ముండయ్య, మాదాసి సతీష్, ఈద సత్యనారాయణ ,గాజుల మోహన్, జిన్న రామచంద్రన్ రెడ్డి, బంగారు రమేష్ ,దేవేందర్రావు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు,కార్యకర్తలు, పట్టభద్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ రెడ్డి పిలుపు**



పెద్దపల్లి (జనంసాక్షి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 21న జరగబోయే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి హోదాలో మొట్టమొదటిసారి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లి కేంద్రానికి రానున్నారని పేర్కొన్నారు. బండి సంజయ్ సమావేశంతో ఎమ్మెల్సీ ఎన్నికల వాతారవరణం మరింతగా మారుతుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున సమవేశానికి తరలిరావాలని సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పెట్రోల్‌బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**రామగుండం, జనంసాక్షి:** అంతర్గాం మండలంలోని బ్రాహ్మనపల్లి గ్రామశివారులో బుధవారం ఎస్ ఎస్ అఖిలేష్ పెట్రోల్ బంకు ను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతులమీదుగా ప్రారంభించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. పెట్రోల్. డీజిల్ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వినియిగాదారులకు దూర భారం తగ్గుతుందని అన్నారు. మండలంలో మొదటి పెట్రోల్ బంకు కావటం శుభ పరిణామం అన్నారు.



ఈ కార్యక్రమంలో బంకు నిర్వాహకులు అఖిలేష్ తో పాటు కుటుంబ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్. లగిశెట్టి మధుకర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్
ప్రజాపంథా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్..




గోదావరిఖని, జనంసాక్షి:స్థానిక సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో ఫిబ్రవరి 28న న్యూఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. బుధవారం జరిగిన కార్యాక్రమానికి సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అందరూ సుఖపడాలి నందనందనా..పది సంవత్సరాలు మోడీ పాలన తియ్యని నినాదం.కానీ, వాస్తవానికి అది 'కార్పొరేట్ కా సాత్, కార్పొరేట్ కా వికాస్' అని రుజువైందన్నారు.మోదీ ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ ముందు జనవరి 31న విడుదల చేసిన ఆర్థిక సర్వే పత్రం వెల్లడి చేసిన సమాచారం ప్రకారం..'కంపెనీల లాభాలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయిరాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీహార్కు బడ్జెట్లో చాలా ఉదారంగా కేటాయించారు. ఈ చర్య మన దేశ ఫెడరలిజానికి గట్టి దెబ్బన్నారు.ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ పరివార్ శక్తులు మరియు వారి మోడీ-3 ప్రభుత్వం లౌకికవాదంపై దాడులు కొనసాగించడం,మత ధ్రువీకరణను అన్ని విధాలుగా ప్రోత్సహించడం భారతదేశ అస్తిత్వానికే చాలా తీవ్రమైన ముప్పున్నారు శ్రామికవర్గ పార్టీగా, ప్రజల ఐక్యత కోసం కృషి చేయడం మన బాధ్యత. అదే సమయంలో, ప్రజాస్వామ్యం, లౌకికవాదం మరియు సమాఖ్యవాదాన్ని కాపాడేందుకు, మనలాగే సెక్యులరిజం మరియు ప్రజాస్వామ్యం మరియు ఫెడరలిజాన్ని రక్షించాలని కోరుకునే అన్ని శక్తులతో మనం ఏకం కావాలి.సమగ్రమైన పోరాటం సాధ్యం కాదని జీవితం, వాస్తవికత మరియు చరిత్ర విలువైన పాఠాలు చెపుతు న్నాయన్నారు. 28 ఫిబ్రవరి 2025న ఢిల్లీలో సదస్సు జరుపుతున్నామన్నారు. దేశవ్యాప్తంగా విప్లవశ్రేణులంతా హాజరై జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి వెంకన్న, జిల్లా నాయకులు వైకుంఠం, రాములు, చంద్రయ్య, రాములు, శంకర్, రాయమల్లు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే మక్కాన్

**అధ్యక్షులుగా రాము..**

గోదావరిఖని,జనంసాక్షి:స్థానిక మార్కండేకాలనీ-దుర్గానగర్-లక్ష్మీప్రసన్న గార్డెన్‌లో రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) కాంట్రాక్టు కార్మిక సంఘం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది.250 సంతకాలతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను ఎన్నుకోగా..అధ్యక్షునిగా నెలికంటి రామునిను ఎన్నుకున్నారు.మిగతా కమిటీని ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికుల సెక్షన్ వైజ్‌గా, గ్రామాలు, కార్పొరేషన్ సంబంధించి తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు పూర్తి కమిటీని ఎమ్మెల్యే సమక్షంలో నియమించారు.ఈ కార్యక్రమంలో ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ చిట్టి పోయిన రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, బూర్ల శ్రీను,కన్నూరి శంకర్ ధబ్బేట మల్లేష్, ఎరుకల అంజి, రమేష్‌రెడ్డి, దాతు శ్రీను, దూస రాజేష్, జనగామ శ్రీనాథ్, సందీప్, పన్నాల శ్రీను, మట్టపల్లి సంజీవ్, పంబాల తరుణ్, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలి..

**సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం ప్రమీల-నగేష్..**
**నంది అవార్డు గ్రహీత పద్మకు ఘనసన్మానం..**



**గోదావరిఖని, జనంసాక్షి:**

రాష్ట్ర ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు కోరారు. సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ ఉద్యమ కళాకారిణి, నంది అవార్డు గ్రహీత జనగామకు చెందిన కామెర పద్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని అవార్డు గ్రహీతను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కామెర పద్మ తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర సాధన కు తన వంతు పాత్ర పోషించిందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పేద కళాకారులను గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.అవార్డు గ్రహీత కామెర పద్మ మాట్లాడుతూ నా ప్రతిభను గుర్తించి అవార్డులు ప్రదానం చేసిన తెలంగాణ భాష సాంస్కృతిక సంస్థ వారికి, ఆదర్శ సేవా సంస్థ వారికి, నన్ను ఆదరించి ఇంత గొప్ప సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించిన సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. శక్తివంచన మేరకు సమాజ సేవలో ముందుంటానని తెలిపారు.సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్. కుమ్మరి యువ రాజ్, ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు ముడి మడుగుల సురేష్. చీమల ఆనంద్. చందనగిరి శివప్రసాద్. జుమ్మిడి శాంతి కుమార్. రామగుండం కార్పొరేషన్ నేతకాని సంఘం నాయకులు కుమ్మరి మల్లేష్ , గుమాస కిరణ్, రామగుండం మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నాసా సునీత తదితరులు పాల్గొన్నారు.

















# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

పిట్లం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడ్వాయి మండలం బ్రహ్మాజీ వాడి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఆరే క్షత్రియ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు జమ్మికుంట, ఇల్లందకుంట, శ్రీరాములపల్లిలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరే కుల సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్మండల కేంద్రానికి చెందిన సముద్రాల వేణుగోపాలచారి మనవడు.. కుమార్తె కుమారుడు అశ్వత్ భరద్వాజ్.. చిన్నారి చత్రపతి శివాజీ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నాడు. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గంభీరావుపేట మండల కేంద్రంలో, చత్రపతి శివాజీ జయంతి, వేడుకలు,హిందూ సంఘంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శివాజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి మండల నిమ్మనపల్లి గ్రామంలో బుధవారం శోభాయాత్ర బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరి కొండకోటలో జన్మించారు.ప్రముఖ మరాఠా యోధుడు, పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపకుడు అని మద్దెల దినేష్ పేర్కొన్నారు.బుధవారం గోదావరిఖనిలోని 33వ డివిజన్‌లో శివాజీ మహారాజ్ 395వ జయంతిని డివిజన్ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు.శివాజీ జయంతి వేడుకలను సుల్తానాబాద్‌లోని గర్రెపల్లి బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కథలపూర్ మండలం పోసానిపేట్ గ్రామంలో శివాజీ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శివాజీ జన్మదిన వేడుకలు స్థానిక రాయికల్ మండల్ అల్లీపూర్ గ్రామంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఛత్రపతి జయంతి వేడుకలను బుధవారం రాత్రి యైటింక్లయిన్ కాలనీ పట్టణ శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయం వద్ద కేక్ కట్ జయంతి వేడుకలను ప్రారంభించారు.



## జగ్జీవన్ రామ్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి (జనంసాక్షి) : పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ వద్ద శాశ్వతంగా ఉండేలా మెట్లు ఏర్పాటు చేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులను కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసి మెట్ల నిర్మాణం చేయకపోవడం వల్ల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహణ సందర్భంగా పూలమాలలు వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. తక్షణమే దృష్టి సారించింది మెట్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కండె కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారిని కలవకుండా అడ్డుకుంటున్న అటెండర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



వేములవాడ(జనంసాక్షి):వేములవాడ పట్టణం రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివలింగ సహిత మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడలేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నామినేషన్ వేసిన సందర్భంలో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇక్కడి నుంచి నామినేషన్ వేయడం జరిగిందన్నారు.. నా గెలుపులో రజకుల పాత్ర విడదీయ రానిదన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్ననీ పేర్కొన్నారు. గుడి చెరువు, మూల వాగులోకి మురికినీరు చేరకుండా 9 కోట్ల పైచిలుకు నిధులతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు.తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం ఎన్నికల కోడ్ ముగియగానే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలసి మహాశివరాత్రి ఆహ్వానం అందజేసి వేములవాడ ప్రజలు ఎంతో కాలంనుండి ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు భూసేకరణ కోసం నిధులు విడుదల చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడి పనుల విషయం ఆరా తీయడం జరిగిందని, గత ప్రభుత్వం లాగ పనుల్లో జాప్యం చేయకుండా ఆలయ విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని తెలిపారన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంలో చిత్త శుద్ధితో ఉందన్నారు.



## సింగరేణి డైరెక్టర్‌కు సన్మానం

గోదావరిఖని, జనంసాక్షి: సింగరేణి డైరెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ (ఆపరేషన్) సీఎల్‌వి సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి కంపెనీ అభివృద్ధికి పాటుపడి ఉత్పత్తి లక్ష్యాలను, ఉత్పాదకను పెంచాలని కోరారు.కార్యక్రమానికి చీఫ్ అడ్వైజర్ చిలుక శ్రీనివాస్ , ప్రెసిడెంట్ వసంత్‌కుమార్, జనరల్ సెక్రెటరీ దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ మండ రమేష్, జాయింట్ సెక్రెటరీ మధుబాబు, కడారి కుమారస్వామి,నవీన్, సదానందం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవతల ప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానం



వీణవంక ఫిబ్రవరి 19 (జనం సాక్షి) వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలోవచ్చే నెల మార్చ్ 2 తేదీన కోర్కల్ గ్రామంలో నూతనంగా నిర్వహించబోయే కోరు కంటి రేణుక ఎల్లమ్మ దేవత ప్రతిష్టాపన మహోత్సవానికి రావాలని మండలంలోని లక్ష్మక్కపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ కు గ్రామ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. అనంతరం మంగళవారం రోజున యువ నేత ప్రశాంత్ ను కలిసి ఆహ్వాన పత్రికను కోర్కల్ గౌడ సంఘం కులస్తులు అందజేశారు.ఈ సందర్భంగా ఈ దైవ కార్యానికి ప్రశాంత్ పటేల్ రేణుక ఎల్లమ్మ నూతనంగా నిర్మించిన దేవాలయానికి తన వంతుగా10 వేల రూపాయలను అందజేయడం పట్ల గౌడ సంఘం వారు సంతోషం వ్యక్తం చేశారు.వచ్చే నెల మార్చ్3,4 తేదీల్లో పోచమ్మ బోనాలు,ఎల్లమ్మ బోనాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ

**రైతులకు మంచి విత్తనాలు అందించాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి.. అఫ్జల్ బేగం**



గంభీరావుపేట ఫిబ్రవరి 19 (జనం సాక్షి):గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ అధికారి తనిఖీ నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగంతో పాటు మండల ఏవో సలావుద్దీన్ ఆధ్వర్యంలో, తనిఖీలు చేపట్టారు. షాపు వాళ్లకు కొన్ని సూచనలు చేయడం జరిగింది. రైతులకు మంచి విత్తనాలు అందించాలని, ప్రతి షాప్ లో, బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేసి, ఏమేమి ఉన్నాయో దానిమీద రాయాలని, ఎంత రేట్లు ఉన్నాయో నమోదు చేయాలని సూచించారు. ఎరువులు రైతులకు అందేలా తగు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కొత్త పెల్లిలో జరుగుతున్న డిజిటల్ సర్వేను పరిశీలించారు. త్వరగా డిజిటల్ సర్వేను పూర్తి చేయాల్సిందిగా తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో పాటు ఏవో మరియు ఏఈవోలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచిన కాంగ్రెస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచిన కాంగ్రెస్ నాయకులు ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలుస్తున్నారు. బుధవారము వేములవాడ మున్సిపల్ పరిధిలోని 7,8 వార్డులలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలు చేస్తుందన్నారు.రానున్న రోజులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈనెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించలన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నాగుల విష్ణు ప్రసాద్, హైమద్ భాషా,అక్కనపెల్లి నరేష్, నరాల దేవరాజ్, ఇర్ఫాన్, మామిడాల నరసయ్య, బొడ్డు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూతనందించిన ఉద్యోగులు



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : సింగరేణి ఓసీపీ-1 బేస వర్క్‌షాప్ ఉద్యోగులు తోటి ఉద్యోగికి తమ వంతు సహాయంగా ఆర్థిక చేయూతనందించారు. బుధవారం బేస్ వర్క్ షాప్ నందు కమిన్స్ సర్వీస్ ఇంజనీర్ సంజీవ్ అనారోగ్యానికి గురైనందున వారికి ఆర్థిక సహాయం కోసం వర్క్‌షాప్ ఉద్యోగులందరూ కలిసి జమ చేసిన 52వేల రూపాయలను హెచ్ఓడీ జీవీ సత్యనారాయణ చేతుల మీదుగా కమిన్స్ సర్వీస్ ఇంజనీర్ కొండాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి ఉద్యోగి ఇబ్బందులతో ఉన్న సమయంలో ఆర్థికంగా ఆదుకోవడంలో సహాయం చేయడం ఎంతో అభినందనీయమని ఉద్యోగులను కొనియాడారు. ఇటీవల సర్వీస్ ఇంజనీరైన సంజీవ్ అనారోగ్యంతో బాధపడుతుండంతో సింగరేణి ఉద్యోగులు కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నక్క రమేష్,ఎనగందుల సదానందం అధికారులు అజీజ్. ఐ. శ్రీనివాస్, రఘు కుమార్, జక్కుల దామోదర్ రావు. బీ. పూర్ణాకర్, బచ్చా ప్రవీణ్ కుమార్, పంజాల వెంకటేశ్వర్లు, హనుమట్ల శ్రీనివాస్, కాంతాల కిషన్ రెడ్డి, నల్లాల శ్రీనివాస్, చారి, మురళీధర్, వెంకన్న, మల్లేశం, కుమార్, రవిందర్, శ్రీనివాస్ రెడ్డితోపాటు అన్ని విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం 8వ కాలనీ పట్టణంలో వివిధ కాంట్రాక్టు సెక్షన్లలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నేడు జరిగే ఛలో హైదరాబాద్, మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు కార్మికులకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాదులో నిర్వహించే భారీ ప్రదర్శన, మహా ధర్నాకు భారీ ఎత్తున ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ దుర్గేష్, రాజబాబు, చింతల లింగయ్య శంకరమ్మ , లక్ష్మి, రజిత, సుభద్రలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎండినపొలాలలో రైతుల నిరసన



**ముస్తాబాద్, ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**సాగు నీరు అందక అన్నదాత కన్నీటి సేద్యమే మిగిలింది.. బోర్లు వేయి ఫీట్లు వేసిన నీళ్లు రాక ఏం చేయలేక ఎండిన పొలాలలో నిరసన వ్యక్తం చేసిన అన్నదాతలు గన్నేరు పల్లె గ్రామంలో ఆమ్లెట్ గ్రామం నర్సింహుల. తండాలో దాదాపు 40 ఎకరాలో ఎగువ మానేరును నమ్మికొని పొలాలు దున్నుకున్నాం కనీసం ,మల్లన్నసాగర్ ,రంగనాయక సాగర్, నుండి కూడా నీళ్లు అందించలేకపోయారు, వ్యవసాయాన్ని నమ్ముకుని ఒక్క ఎకరానికి 50, అప్పు తెచ్చి వ్యవసాయం చేసుకుంటే చివరికి కన్నీటి చుక్కలే మిలిగాయని మండిన గుండె ఎండిన పొలంలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు అధికారుల చుట్టూ ప్రదర్శన చేసిన పట్టించుకోవడం లేదు. పక్క జిల్లా సిద్దిపేట లక్ష్మీదేవి పల్లె వరకు నీళ్లు వస్తున్నాయి, సిరిసిల్ల జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం నీళ్లు అందిస్తే రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడుకోవచ్చని అంటున్నారు, రేసు రఘు, మామిళ్ల ఎల్లవ్వ మామిళ్ల లచ్చవ్వ, మామిళ్ల ఎల్లం రేసుకిషన్ మామిండ్ల అశోక్ ,రామ వతి చందు ,రమావతి శంకర్ మామిళ్ళ మల్లేశం, రామవతు నరేష్, రమవతు రాజు ,మంగ నాయక్ లక్ష్యం రాజ్యం, గన్నే గుండయ్య, గన్నే జగ్గయ్య, గణేష్ గన్నె నరసయ్య, పాల్గొన్నారు.

# భాజపా జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి) :**రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షులుగా నియమకమైన రెడ్డబోయిన గోపిని బుధవారం వేములవాడ అర్బన్ మండల భాజాపా అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ జిల్లా కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పార్టీ బలోపేతం కోసం జిల్లా అధ్యక్షుడి నియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, పోచంపల్లి భాను,నాంపల్లి అరవింద్,కాచం నిఖిల్, బొల్లు తిరుపతి, జింక శేఖర్ సోలంకి అరవింద్ పాల్గొన్నారు.

# నేటి యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** నేటి యువత ఛత్రపతి శివాజీనీ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారము ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించరు.ఆరేపల్లిలో, రూరల్ మండలం జయవరం, వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లిలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆనాడు జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధులు చత్రపతి అన్నారు. ఛత్రపతి శివాజీ చిన్న నాటి నుంచి మొదటి గురువు అయిన తల్లి ద్వారా దేశభక్తి, ధైర్యసహాసాలు,విలు విద్యలు,యుద్ద నైపుణ్యాలు, ఆధ్యాత్మిక చింతన,రాజనీతి. సామాజిక సమానత్వంలో శివాజీకి ఎవరూ సాటిరారన్నారు.నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య నాయకులు స్వామి గౌడ్,రాజు,మల్లేశం, దేవరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంతర్గత మార్కుల పరిశీలన



**రాయికల్ ఫిబ్రవరి19 (జనంసాక్షి):** రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, మానిటరింగ్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, వేముగంటి గిరిధర్‌లు పదవ తరగతి అంతర్గత పరీక్షల,ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు ఇష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్,శ్రీధర్ జగన్ ,రాజేందర్,హరీష్, శ్రీదేవి, రాజేశం, సుజాత సిఆర్‌పి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా జయంతి వేడుకలు



**గాంధారి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**శివాజీ మహారాజ్ హిందూ ధర్మానికి చేసినటువంటి కృషిని కొనీయడారు.గాంధారి మండలం మాధవ పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి. వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మాధవపల్లి గ్రామ గ్రామస్తులు, పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివాజీ మహారాజ్ హిందూ ధర్మానికి చేసినటువంటి కృషిని కొనియాడారు ఆ మహనీయుని జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, హిందూ బంధువులు, మిత్రులు, పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి కార్యక్రమం

**ముస్తాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కొరకు వారు చేసినటువంటి పోరాటం, వారు చూపినటువంటి తెగువ నేటి యువత ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా మెలగాలని, ప్రతి ఒక్కరు సైనికుడివలే దేశం కొరకు రక్షణ కావచంలా ఉండాలని మన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడేటువంటి బాధ్యత నేటి యువతపై ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఎదునూరి గోపి, మద్దికుంట రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, నాయకులు కోల కృష్ణ,



రమేష్ రెడ్డి, వరి వెంకటేష్, కిట్టు యాదవ్, రాకేష్, సాయి, పెంజర్ల కళ్యాణ్, సుద్దాల స్వామి, ఓరగంటి సత్యం, భిక్షపతి, శివ, శ్రీనివాస్, రాంచంద్రం, ప్రశాంత్, చింటూ, శివ, శ్రీను, బన్నీ, సాయి, పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిగా రెడ్డబోయిన గోపి

- హర్షం వ్యక్తం చేసిన మండల శాఖ



**గంభీరావుపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రెడ్డబోయిన గోపికి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ ,గంభీరావుపేట మండల శాఖ తరపున వర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవదాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్ కుషి గుంపుల రవి గౌడ్ కిషన్ రావు మోహన్ ఎర్ర భాస్కర్ సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ నర్సింలు రాకేష్ రవీందర్ పుల్యా నాయక్ శేఖర్ హనుమాన్లు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాధిపతి సద్గురు స్వామీని కలిసిన మండల అధ్యక్షుడు విష్ణు



**బిచ్కుంద, ఫిబ్రవరి (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలం నూతన మండల అధ్యక్షుడు ఎన్నికైన తర్వాత మొదటిసారి సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామీజీని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. స్వామిని పూలమాల, శాలువాతో సన్మానం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అన్యాయాన్ని ప్రశ్నించాలని, దేశం కోసం ధర్మం కోసం ముందుకెళ్లాలని సూచించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ముత్యం పిరాజు, విజయం బిచ్కుంద మండల జనరల్ సెక్రెటరీ సంగమేశ్వర్, బిజెపి నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం స్థల పరిశీలన



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం కాంగ్రెస్ నాయకులు, అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ప్రతి రోజు జరిగే మార్కెట్ కోసం మార్కెట్ యార్డ్‌ను నిర్మించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిపాదనలో ఉండగా నిర్మాణం కావడం లేదు. మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం గౌస్ మార్కెట్ యార్డు నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులకు మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అధికారి రాజు,ఎల్లారెడ్డిపేట గ్రామ కార్యదర్శి ప్రవీణ్, బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి హరిష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబులు స్థలాన్ని పరిశీలించారు. మార్కెట్ యార్డ్ కోసం జిల్లా కలెక్టర్ స్పందించినందుకు మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన





**బిచ్కుంద, ఫిబ్రవరి (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం నాడు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించిన నమూనాలు వారి మేధో సంపత్తికి అద్దం పట్టాయి. నాగల్గావ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చి జల చక్రము, మానవుని నాడీ వ్యవస్థ గురించి పటాల ద్వారా వివరించారు. దీనికై మండల స్థాయిలో,కాంప్లెక్స్ స్థాయిలో కూడా రెండవ బహుమతి లభించిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా మరికొందరు విద్యార్థులు జీర్ణ క్రియ ప్రక్రియను సులభంగా అర్థం చేసుకునేలా ప్రదర్శన అందించారు. గుండె పనితీరు, శరీరంలోని ప్రధాన ఎముకల నిర్మాణం, సౌరశక్తి వాడుక, భూమి నిర్మాణం, వాతావరణ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల విద్యాశాఖాధికారి తిరుపతి ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు పరిశోధనలు చేస్తూ శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జీ శోభ మరియు గెజిటెడ్ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు ఎవరికీ చుట్టాలు కాదు

- న్యాయవాది అన్యాయం చేస్తున్నారని బాధితుడు ఆరోపణ







**బిచ్కుంద, ఫిబ్రవరి (జనంసాక్షి) :** మన భారత దేశంలో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన చట్టాలు ఎవరికీ చుట్టాలు కాదని అందరికీ సమానమేనని సహజంగా అందరికీ తెలుసు. కానీ బిచ్కుంద కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడిలా చట్టాలు తెలుసుకొని అడ్వకేట్ ఉద్యోగానికి మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తారు కొందరు. ఇక వివరాల్లోకి వెళితే సొంత స్థలానికి అడ్డుగోడగా అడ్వకేట్ లక్ష్మణరావు నిలుస్తున్నాడని, మాకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని స్థల యజమాని గడ్డం సాయిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా లేని గొడవ తన ఇంటికి అడ్డుగా న్యాయవాది లక్ష్మణరావు భయభ్రాంతులకు గురి చేస్తూ డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాంక్షన్ అయిన కట్టనివ్వకుండా కొంతమంది స్థానికులను తన ఇంటి చుట్టుముట్టు పెట్టుకొని తమ ఇల్లు పనిని ఆపేసినట్లు బాధిత కుటుంబంమ సభ్యులు మొర పెట్టుకున్నారు. చట్టాలన్ని తెలిసినంత మాత్రాన మాలాంటి పేద కుటుంబ వ్యక్తులకు అన్యాయం చేయవద్దని, ఒక న్యాయవాదిగా ఉండి మాకు అన్యాయం చేయడానికి చూస్తున్నాడని అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ దగ్గర తాము కొనుగోలు చేసిన ఇంటి పూర్తి పత్రాలు ఉన్నాయని చెబుతున్నారు. తమ ఇల్లు నిర్మాణంకు అడ్డుగా నిలిచిన వారి పట్ల తగు చర్యలు తీసుకొని ప్రభుత్వం వెంటనే తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా సంబంధిత అధికారులు సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఓట్ల కోసం ప్రచారం

- బిజెపి నాయకులు



**గాంధారి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎన్నికల పట్టభద్రులు ఓటును వినియోగించుకొని బిజెపిని ముందుకు తీసుకెళ్దాం అని అన్నారు. గాంధారి మండలం పెద్ద పోతంగల్, సీతాయిపల్లి, గౌరారం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థించడం జరిగింది. ఓటర్లకు ఓటు వేసే విధానంతో క్లుప్తంగా వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి పెద్దల గంగారెడ్డి, జిల్లా పరిషత్ మార్చి వైస్ చైర్మన్ పోతంగల్ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నాందేవ్, మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, శ్రీకాంత్, శ్రీనివాస్, సతీష్, బిజెపి కార్యకర్తలు ఓటర్లు పాల్గొనారు.

## వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

- డివిజన్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్



**ముత్తారం, ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో డిఎల్‌పివో సతీష్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శితో కలసి బుధవారం రోజున గ్రామంలో తిరుగుతూ రోడ్లను, డ్రైనేజీల తోపాటు పరిసరాల పరిశీలంచారు. గ్రామంలో 100 శతం ఇంటి పన్ను వసూల్ చేయాలని కార్యదర్శి కి సూచించారు.గ్రామంలో ప్రతి రోజు గ్రామాలలో పారిశుధ్య పనులతో పాటు చెత్త సేకరణ ఇంటి పన్ను వసూలు పై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు.ప్రతి రోజు గ్రామ పంచాయతీ సిబ్బందిని సామాన్వయం చేస్తూ గ్రామాల అభివృదికి తొడ్పాడాలన్నారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే ఎంపీడీఓ మరియు ఎంపీఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరానికి కృషి చేయాలన్నారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పావని హెచ్చరించారు. నిర్ణీతగడువులోగా పన్ను వసూల్ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, తోపాటు స్మశాన వాటికను, స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికానికుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు గ్రేసీ మనీ, ఆశ వర్కర్లు రాజేశ్వరి, శారద తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** మున్సిపాలిటీ చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన ఆధ్వర్యంలో సుల్తానాబాద్ చత్రపతి శివాజీ అధ్యక్షులు ఎనగందుల సతీష్ అధ్యక్షతన శివాజీ 395వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ లోని శివాజీనగర్ ,వద్ద ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భముగా హిందూ ధర్మరక్షణ,సనాతన భారతీయత కోసం ఆవిర్భవించిన యోధుడు, భావిభారత యువతకు ఎప్పుడు ఆదర్శనాయకుడు మొగల్ దుర్మార్గ దూర్చార్యలను ఎదిరించి తన సొంత సైన్యంతో పోరాడి,హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ , భరతమాత మొఘులాల గుప్పట్లో చిక్కుకొని విలవిలాడుతున్న సమ యంలో ఓహిందూ శక్తి ఈగడ్డపై పూడు పోసుకుంది, ఖడ్గం చేత పూని ప్రళయ కాల రుద్రరూపణ ధరించి మొఘుల్ సామ్రాజ్య పునాదులను బద్దలు కొట్టి దుర్గ మ్మమైన మార్గంలో ఓటమి అన్నది లేకుండా ఒక్కొక్క దుర్గాన్ని జయిస్తూ, మహాసా మ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ చత్రపతి శివాజీ 395వ జన్మదిన వేడుకలను సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని శివాజీ నగర్ వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పూసాల రోడ్డును చత్రపతి శివాజీనగర్ గా నామకరణం చేస్తూ,ఆ స్థలములో హిందూ బంధువులు చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అన్ని పార్టీలకు అతీతంగా సహకరించాలని అందరిని కోరడం జరిగింది. సుల్తానాబాద్ చత్రపతి శివాజీ అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# దోపిడే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సాగించింది

◆ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్



**తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన చూసి బీఆర్ఎస్ నాయకులకు కళ్ళు మండుతున్నాయని అన్నారు.కేటీఆర్ మెప్పు,పార్టీ మనుగడ కోసం గులాబి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.పది సంవత్సరాలు ప్రజలను దోచుకున్న నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు.కేటీఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని చెబుతున్న బీఆర్ఎస్ నేతలు,అభివృద్ధి మాటున ఎంత దోచుకున్నరో చెప్పితే మంచిగుండని ఎద్దేవా చేశారు.ఓడిపోయిన సైతం ప్రజల మద్యలో ఉంటు వారికి అండగా నిలుస్తున్న నేత కేకే అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డిలపై అసత్య ఆరోపణలు చేస్తే నాలుకలు చిరేస్తమని బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. కాళేశ్వరం మేమే కట్టమని గొప్పలు చెప్పుకుంటున్న మీరు,ఆ ప్రాజెక్ట్ ద్వారా ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారో చెప్పాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణలో శ్రీరామ్ సాగర్ నుండి మొదలు కుంటే ఎల్లంపల్లి,శ్రీపాద ప్రాజెక్టలను కాంగ్రెస్ పార్టీ నిర్మాణం చెప్పటింది అని అన్నారు. ఫాం హౌస్ లకు నీళ్లు తీసుకోవడం కోసమే ప్రాజెక్ట్ నిర్మాణం చేశారే తప్ప రైతుల కోసం కాదు అని స్పష్టం చేశారు.సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాలను సాగు నీరు విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇప్పుడు అండగా ఉన్నాం అని అన్నారు.ప్రాజెక్ట్ లను అన్ని నింపి రైతులకు సాగు నీరు అందిస్తున్నాం అని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఒక్కరికైన రేషన్ కార్డు ఇచ్చురా అని అన్నారు.స్థానిక సంస్థల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్తారని అన్నారు.మీకు బుద్ధి చెబుతామని రెడీగా ఉన్నారు.కేకే మహేందర్ రెడ్డిపై అనవసరంగా నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ సమావేశంలో లింగాల భూపతి,పుర్మాని రామ్ లింగా రెడ్డి,మునిగల రాజు, పొన్నం లక్ష్మణ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, జలంధర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,భరత్ తదితరు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇదే గెలుపు

◆ ఎమ్మెల్సీ బలమూరు వెంకట్



**తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ బలమూరు వెంకట్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్ రెడ్డి ని భారీ మెజరిటీతో గెలిపించాలి అని అన్నారు.ప్రతి గ్రామంలో కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని పేర్కొన్నారు.ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని 90% ఓట్లు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి పడేలా చొరవ తీసుకోవాలన్నారు. సంవత్సరకాలంలోనే ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలబడిందన్నారు.సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి ప్రతి కార్యకర్త తీసుకువెళ్లి తెలియజేయాలని అన్నారు.అనంతరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బలమూరు వెంకట్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లను మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండల,యూత్ కాంగ్రెస్ నేతలు ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,నాయకులు లింగాల భూపతి, పుర్మాని రామలింగారెడ్డి,వైద్య శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,మోరరాజు,గుగ్గిల శ్రీకాంత్, మునిగల రాజు,మచ్చ శ్రీనివాస్,మోరా లక్ష్మీరాజం, చెన్నమనేని ప్రశాంత్,చుక్క శేఖర్,ఎగురుల ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొన్నాల పరశురాములు, గుగ్గిల రాములు,ఆరెపల్లి బాలు,తిరుపతిరెడ్డి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సీపీఐ కార్యాలయ ప్రారంభోత్సవం

◆ కార్మికుల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ ◆ స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలి

◆ కార్మికులు ప్రజల పక్షాన నిలబడాలి:చాడ వెంకటరెడ్డి



**శంకరపట్నం, ఫిబ్రవరి 19(జనంసాక్షి):** కార్మికుల పక్షాన నిలిచే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీయేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కర్షకులు రైతులు కూలీల పక్షాన గల మెత్తే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. 100 సంవత్సరాల క్రితం అగ్ర దేశమైన అమెరికా చికాగో నగరంలో ఉద్భవించిన ఈ ఎర్రజెండా పార్టీ ఇటీవలే వంద సంవత్సరాలు పూర్తి చేస్తుందని ఈ 100 సంవత్సరాల కాలక్రమంలో పార్టీ అనేక త్యాగాలు పోరాటాలు చేసిందని కార్మికుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేసిందని ఆయన పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మొదలుకొని జిల్లా పరిషత్ వరకు అన్ని స్థాయిలో కార్యకర్తలు నాయకులు పోటీలో నిలవాలని ప్రజలు సిపిఐ పార్టీకి అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కార్మికుల చెమట చుక్కలు వారి రక్తం నుంచి ఉద్భవించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అనేక పోరాటాల చరిత్ర గల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఇందులో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా రాబోవు కాలంలో ప్రజల పక్షాన కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొన్నగంటి కేదారి ఏఐవైఎఫ్ నాయకులు బామండ్లపెల్లి యుగంధర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు కనకం సాగర్ సిపిఐ మండల కార్యదర్శి కన్నం సదానందం, గ్రామ కార్యదర్శులు తాడవేణి రవి, పిట్టల రామస్వామి, పిట్టల తిరుపతి, గోదారి లక్ష్మణ్, లింగయ్య, శ్రీనివాస్ తిరుపతి, రాజేశ్వరి, రజిత, రమాదేవి లత తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రోమోర్ నూతన ప్రారంభోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** భిక్నూర్ మండల కేంద్రంలో కోరమాం డల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు మన గ్రోమోర్ సెంటర్ ఎరువుల దుకాణం ప్రారంభిం చడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్- మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్- ఎడ్ల రాజి రెడ్డి, మండల సొసైటీ చైర్మన్ - గంగల్ల భూమయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్- పాత రాజు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పురమ్ రాజమౌళి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రోమోర్ సేవలు రైతులు అందరు వినియోగించుకోవాలని తెలియ చేసారు. అలాగే మండలంలో మన గ్రోమోర్ సెంటర్ ప్రారంభించడాన్ని రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క ప్రారంభోత్సవానికి వచ్చి విజయవంతం చేసినటువంటి రైతులు అందరికీ ధన్యావధాలు తెలిపారు.

# టీనిటి డిగ్రీ పిజి కళాశాలలో ఘనంగా చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి ఉత్సవాలు ట్రినిటీ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాజీ చైర్ పర్సన్ ట్రినిటీ గ్రూప్ అఫ్ ఇంస్టిట్యూషన్స్ ముఖ్య అతిధిగా పాల్గొని శివాజీ పటానికి పూల మల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.శివాజీ భారత జాతి వీరత్వానికి ప్రతీక అని యువతరానికి తరతరాలకు పౌరుషాన్ని రగిలించే ధిక్కుచి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు శివాజీ సాహసాలు,గెరిల్లా యుద్ధ విధానం పై మాట్లాడారు.విద్యార్థుల వేషధారణ పలువురిని ఆకట్టుకునవీ.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నీతా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రామ్ చందర్ ,అధ్యాపకులు సరితా,నిర్మల,అశ్విని పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కొలువైన శ్రీ అలువేలుమంగ-పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 19 వరకు నిర్వహించు బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం రంగాచార్యులు తోపాటు వేద పండితుల మంత్ర చరణల నడుమ స్వామివారి కల్యాణోత్సవం దివ్యానుభూతిగా కన్నారవిందుగా పుష్పాలంకరణలతో వేలాదిమంది భక్తుల సమక్షంలో స్వామివారి కళ్యాణం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం వితరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి ప్రభాకర్, రాజ నరేందర్ గౌడ్, పి. సత్యనారాయణ, కెపి రాజ్ కుమార్, కె రాకేష్, అనిత, శిల్ప, సౌమ్య తదితరులతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హనుమాజిపేట పాఠశాలలో మిసైల్స్ శాటిలైట్ నమూనా ప్రదర్శన




**వేములవాడ గ్రామీణం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** జెడ్పిహెచ్ఎస్ హనుమాజీపేట పాఠశాలలో కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ (కెఐవైఇ) ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వివిధ రకాలైన మిస్సైల్స్, సాటిలైట్స్, రాకెట్స్ ప్రయోగం, చంద్రయాన్ లకు సంబంధించి మోడల్స్ ప్రదర్శించి అవగాహన కల్పించారు. అదేవిధంగా శాస్త్ర సాంకేతిక రంగాలలో డిఆర్డిఓ, ఇస్రోల యొక్క పాత్ర విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, ప్రేరణ కలిగించి, శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంపొందించేలా ఈ ప్రదర్శన ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీట్నేని శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె ఐ వై ఇ స్టేట్ కోఆర్డినేటర్ సాయి, సైన్స్ ఉపాధ్యాయులు కిషన్, వేణుమాధవ్, వెంకటేశం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

వరంగల్ హన్మకొండ జనగాం ములుగు ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లిమహబూబాబాద్
- ఆదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల కొమురం భీం అసిఫాబాద్

గురువారం
20 ఫిబ్రవరి 2025



# బెదిరిస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

◆ గాంధారికి చెందిన బంజ నాగయ్య వారసులు




**మారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**మా వంశపారంపర్యంగా వస్తున్నమా స్థలాన్ని అక్రమంగా వెంచర్ వేస్తుండగా బంజ నాగయ్య మనమలమైన బంజ శంకరప్ప, బంజా సంగప్ప, బంజ రాజప్పలం అను మేము మా స్థలం సర్వేనెంబర్ మూడులో ఇతరులు అక్రమంగా వెంచర్ చేస్తున్నారని వెంచర్‌కు అనుమతి ఉందా లేదా అని అనుమతి లేకుంటే దానిని నిలిపివేయాలని, కార్యదర్శిని కోరగా మా పైనే పోలీస్ కేసు పెడతానని గాంధారి కార్యదర్శి నాగరాజు మమ్మల్ని బెదిరిస్తున్నాడని, ఆవేదన వ్యక్తం చేశారు.. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా స్థలాన్ని ఇతరులు మా స్థలం కాదని అంటుండగా అట్టి స్థలంలో మేము గతంలో భావితవ్వుకొని పంటలు పండించుకున్నామని, ఆ విషయం గ్రామస్తులకు తెలుసని, ఈ విషయాన్ని అధికారుల పలుకుబడి కలిగిన వ్యక్తులు తప్పుడుతోవ పట్టిస్తూ ఉండడంతో మాకు తెలిసిన వారితో ఆర్టిఐ ద్వారా సమాచారం కోరగా ఆ వెంచర్ కు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, సదర్ కార్యదర్శి ఆర్టిఏ లెక్కలో పేర్కొన్నారని అన్నారు. అనుమతి లేని స్థలంలోని ప్లాట్లను ఎవరు కొనవద్దు అమ్మ వద్దని బోర్డు పెట్టాలని, హద్దురాలను తొలగించాలని, కార్యదర్శిని కోరగా మాపైన పోలీస్ కేసు పెడతానని బెదిరిస్తున్నాడన్నారు. మేము ప్రభుత్వ అధికారులను కోరేది ఒక్కటే మా స్థలంలో వీరు వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తే ఆ తర్వాత ఆ ఫ్లాట్లుకొన్న పేద ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారని అలా జరగకుండా ఉండేందుకే ముందస్తుగా ప్రభుత్వ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు.. మాకు బుధవారం రోజున ఎంక్వైరీ కి వస్తున్నాము మీరు రండి అని డిఎల్పిఓ డిపిఓ కి చెప్పాడని మాకు శనివారం తప్ప మరో రోజు డిఎల్పిఓ ఫోన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. గాంధారి గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు మా ఒకరి స్థలం పైన ఇలా వ్యవహరించారా లేక ఇతర స్థలాలపై కూడా ఇలాగే వ్యవహరించారా అని అధికారులు సవివరంగా విచారణ చేయాలని, ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. కార్యదర్శి నాగరాజ్ తప్పుడు అసైస్మెంట్ నెంబర్ లిస్టు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాడని మాకు తెలిసిందని, ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మాకు జరుగుతున్న అన్యాయంపై బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్కు, జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. తప్పుడు అసెస్మెంట్ నెంబర్ ఇచ్చిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలన్నారు.

# మహిళలకు అండగా రేండ్ల దంపతులు

◆ ఆర్ఎస్కే ఆపన్నహస్తం ఆలోచన విధానం బేష్ ◆ ఎన్.ఎ.సి ఏ.డి రమేష్



**మంథని, (జనంసాక్షి) :** మహిళలు ఒకరి మీద ఆధారపడకుండా, వారు సొంతంగా ఆర్థికాభివృద్ధి మెరుగుపరచుకోవడానికి పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఒక గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో భాగంగా గ్రామంలోని 300 మంది మహిళలకు నాలుగు బ్యాచులుగా వేరుచేసి గత కొంతకాలంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి నిపుణురాళ్లతో శిక్షణ ఇప్పించారు.కావలసిన ,కత్తెరలు,జాకెట్ పీసులు, కుట్టడానికి సామాగ్రి,కుర్చీలు సొంత ఖర్చులతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నడిపిస్తున్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు బుధవారం రోజు నుండి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.ఈ ఒకరోజు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు పొందడం కోసం ప్రతి ఒక్క మహిళ 1250 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది.300 మందికి కూడా రేండ్ల దంపతులే డబ్బులు చెల్లించి ఎన్.ఎ.సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందిస్తున్నారు.ప్రతిరోజు కూడా శిక్షణ తీసుకొని పరీక్షలు రాస్తున్న మహిళలకు ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజనం సదుపాయం కల్పించారు.ఈ క్రమంలో బుధవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఎన్.ఎ.సి ఏ.డి రమేష్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని,అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని,శిక్షణ పొందిన అనంతరం మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానికంగా కుట్టుమిషన్ కు సంబంధించి ఒక కంపెనీని ఏర్పాటు చేసి అందులో శిక్షణ పొందిన మహిళలకు ఉద్యోగాలు కల్పించాలనే రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆశయం గొప్ప ఆలోచన అన్నారు. ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదగడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో సమాజంలో మంచి వ్యాపారులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ తీసుకున్న మహిళలకు రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి వాళ్లకి ఎన్.ఎ.సి ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్స్ ప్రతి మహిళకు కుట్టు మిషన్ కు సంబంధించి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వ ,ప్రైవేటు కంపెనీల్లో, మహిళలు ఒక కార్పొరేట్ యూనిట్ ఏర్పాటు చేసుకొని స్వయంగా జీవనోపాధిని కల్పించుకోవడానికి, అంతేకాకుండా బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఇలా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కుట్టూ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ నిపుణులతో, మహిళలతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేండ్ల శారదకుమారస్వామి దంపతులు, ఎన్.ఎ.సి ఇన్స్ట్రక్టర్ సబిత, లయన్స్ క్లబ్ పెద్దపల్లి మాజీ అధ్యక్షులు డా కే శ్రీనివాస్, శిక్షణ నిపుణురాలు శ్యామల స్వప్న, కే కవిత శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ మ్యూజియంను సందర్శించిన ఆర్నకొండ జిల్లా పరిషత్ విద్యార్థులు




**చొప్పదండి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంను మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. విద్యార్థులుఉత్సకతో, ఆసక్తితో వైజ్ఞాని కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రదర్శనలను తిలకించారు, కగోళశాస్త్రంలోని ప్లానిటోరియం విద్యార్థులను ఎంతో ఆకర్షించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ కొంతకాలంగా మూత పడిన కరీంనగర్ సైన్స్ మ్యూజియంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చెరువుతో అన్ని ప్రదర్శనలు పనిచేయైనట్లుగా చేసి విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురావటం జరిగిందని పేర్కొన్నారు విద్యార్థులకు అందుబాటులో ఏ విధంగా సైన్స్ మ్యూజియంను మరమ్మతులు జయించిన జిల్లా కలెక్టర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .పాఠశాల విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్, రాజమౌళి, హరిత, శ్రీకాంత్ ,ఉమారాణిలు సందర్శించారు.

# నిరంతర విద్యుత్ సరఫరాకు విద్యుత్ శాఖ చర్యలు



**వేములవాడ గ్రామీణం,(జనంసాక్షి) :** వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులకు నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సన్నదమవుతున్నారు. ఈ క్రమంలో బుధవారం వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం వద్దనున్న సబ్ స్టేషన్‌లో టీ.జి.ఎన్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి కర్నాటి వరుణ్ రెడ్డి అదేశాల మేరకు కరీంనగర్ సీ అండ్ ఓ పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ చేతులమీదుగా 3150 ఏం.వి.ఏగా ఉన్న పి.టీ.ఆర్ సామర్థ్యాన్ని 5000 కెవిఏకు పెంచి అదనపు బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ లు పి.చంద్రమౌళి, కే. కాళిదాసు, ఏ.డి.ఈ లు కిరణ్ కుమార్, రాజా లింగు, శీలం ప్రశాంత, తిరుపతి, రవీందర్ రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మంథనిలో గుర్తు తెలియని మృతదేహం కలకలం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పోచమ్మ వాడ శివారులో హెచ్ పి బంక్ వెనుకాల కాల్వలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు మృతదేహం గురించి ఆరా తీస్తున్నారు. మంథని పట్టణంలో ఈ గుర్తు తెలియని మృతదేహం కనిపించడం కలకలం రేపుతుంది.

# డివిజన్లలో పర్యటించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**గోదావరిఖని, (జనంసాక్షి) :**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ బుధవారం నగరంలోని వివిధ డివిజన్‌లను సందర్శించి పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 48, 42, 50 లక్ష్మీనగర్, కళ్యాణ్‌నగర్‌లలో పురోగతిలో ఉన్న రోడ్ల వెడల్పు, సిసి రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నీటి సరఫరా పైప్ లైన్లు , నల్లా కనెక్షన్ పనులను పరిశీలించారు. అలాగే 6,7 డివిజన్‌లలోని ఐబి కాలనీ, సప్తగిరి కాలనీ, పవర్ హౌజ్ కాలనీలలో జరుగుతున్న వరద కాలువ నిర్మాణం తదితర పనులను పరిశీలించారు.అంతకుముందు తిలక్‌నగర్‌లో మణి చంద్ర మహిళా స్వశక్తి సంఘం బ్యాంక్ లింకేజ్ రుణం పొంది ఎంబ్రాయిడరీ కుట్టు యంత్రాన్ని కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్‌ను సందర్శించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.అనంతరం మెప్మా ఆర్‌పిలతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన (సిటిజెన్ ఫీడ్ బ్యాక్) ప్రాధాన్యత వివరించారు.స్వశక్తి మహిళలకు, ప్రజలకు సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పై అవగాహన కల్పించి రామగుండం నగర మెరుగైన ర్యాంక్ సాధించడానికి ఆర్‌పిలు సహకరించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో వార్డు అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. అర్హులైన వారిని గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. పథకాలపై అవగాహన కల్పించి స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. తీసుకున్న రుణాలను స్వశక్తి మహిళలు సకాలంలో తిరిగి చెల్లించేలా అవగాహన కల్పించి వడ్డీ మినహాయింపుకు అర్హులయ్యేలా చూడాలని అన్నారు.ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఎస్ఇ శివానంద్, ఇఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్‌లు నాగభూషణం, కుమారస్వామి, సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, కమ్యూనిటి ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# వీణవంక మాజీ జెడ్పిటిసి ఉరి వేసుకొని ఆత్మహత్య





**వీణవంక, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఆనందం రాజమల్లు బుధవారం సాయంత్రం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యా చేసుకున్నాడు ఈ అగత్యానికి గల కారణాలు తెలియవ లసి ఉంది. మృతునికి భార్య, కుమారుడు, కూతురు,కలరు.**